

నా మదిలో...
డా.ఎం.శ్రీనివాస్
M. SRINIVAS

# అంకితం



**'అను'** నిత్యంనాకై పరితపించి
తన తల్లిదండ్రులను వదిలి
నా సంతోషాలని తనదిగా భావించి
నేనే సర్వస్వంగా నా పిల్లలే ప్రాణంగా
తనకంటూ ఏమి ఆలోచించకుండా
ఉదయం లేవగానే పరుగు పరుగున పరిగెడుతూ
మా కోసం తన సర్వస్వాన్నీ త్యాగం చేసిన
నా గృహ శీలి నా అర్ధాంగికి అంకితం
నా చిన్ని ఈ ప్రయత్నం !!

ధర్మపత్నికి అంకితం నా ఈ కవితల ప్రచురణను నా జీవిత భాగస్వామి అయినా నా శ్రీమతి అనూషకు అంకితం.మోతుకు అనూష ప్రేమతో, సహకారంతో నా పనిని తన పనిగా భావించి నాకు అధ్యాపక వృత్తిలో ఎంత తోడుగా ఉంటూ తన నేర్పరితనంతో పిల్లలని ఓపికగా పెంచుతూ నాకు నా పరిశోధన రంగం వైపు ఏకాగ్రతతో చేసేలా నాలోని కళను పదును పెట్టేలా సహకరించి నా కుటుంబంలో  అందరిని కలుపుకుంటూ చెరగని చిరునవ్వుతో ఎల్లప్పుడు అందరితో కలిసి ఉండడానికి కృషి చేస్తుంది.

# నా మదిలో

# NAA MADILO

**Dr.M.Srinivas**

**డా.ఎం.శ్రీనివాస్**

2021

Title of Book:

**Naa Madilo**

Name of Author/Editor:

**Dr.M.Srinivas**

**Copyright: 2021**

**All rights Reserved**

Publisher:

**KV Raghavacharya Smaraka Sahithya Peetam,**
**Government Degree College,Siddipet(A)**
**Town&Dist.Siddipet.Telangana,India**
**Pincode:502103.**

Author's name & address in the author

**Dr.M.Srinivas,**
**H.No:2-61,Duddeda,**
**Kondapak,Telangana,India**
**Pin code:502277**
**Cell:9963567655**

Book Designer:
**Parumala Bharath,Lecturer in MA TELUGU**
**KV Raghavacharya Smaraka Sahithya Peetam,**
**Government Degree&PG College,Siddipet(A)**
**Town&Dist.Siddipet.Telangana,India**
**Pincode:502103.**
**Cell:9177257592**

గమనిక:ఈ పుస్తకంలో ఏదైనా అక్షరదోషాలు దొర్లి ఉంటే తెలుపగలరు.తదుపరి ముద్రణలో సవరించగలము.

# రాష్ట్రానికే ఆదర్శం



ప్రభుత్వ డిగ్రీ కళాశాల 1956లో హైదరాబాద్ రాష్ట్రంలో ఏర్పడి కొన్ని లక్షల సంఖ్యలో విద్యార్థులకు విద్యనందించి. స్వయంప్రతిపత్తి హోదాతో పాటు న్యాక్ లో 3.14సీజీపిఏ పాయింట్లతో 'A' గ్రేడ్ ను సంపాదించుకొని రాష్ట్రంలో ఉత్తమ కళాశాలగా 35 రకాల డిగ్రీ 6 రకాల పిజి కోర్సులను అందిస్తూ ఉంది.

పిజి పరిశోధనలను ప్రోత్సహించడానికి సైన్స్ కోర్సులకు సెంట్రల్ రిసెర్చ్ ల్యాబ్ ని, ఎం.ఏ.తెలుగు విద్యార్థుల కోసం రాష్ట్రంలోనే తొలి సారిగా శ్రీమాన్ కె.వి.రాఘవాచార్య స్మారక సాహిత్య పీఠాన్ని 2017 ఆగస్టు 24 న స్థాపించి పలు సదస్సులు, కార్యశాలలు, విస్తరణోపన్యాలతో పాటు పీఠం సేవలు కళాశాల విద్యార్థులకు నిత్యం అందుబాటులో ఉండేలా అంతర్జాలంలో కెవి రాఘవాచార్య స్మారక సాహిత్య పీఠం పేరు మీదుగా kvraghavacharyasspeetam.blogspot.com ద్వారా సాహిత్య కార్యక్రమాలు, పోటీల సమాచారం,ప్రహేళికలు,అంతర్జాల సాహిత్య పుస్తకాలు,పత్రికలను అందిస్తూ కళాశాలకు చెందిన వారి రచనలను ప్రచురించుకునే అవకాశాన్ని కల్పిస్తూ తెలుగు భాషా సాహిత్యాభివృద్ధికి పాటు పడుతుంది.దీనిలో భాగంగా మరో అడుగు ముందుకు వేస్తూ రాష్ట్రంలోనే తొలి సారిగా అంతర్జాల పుస్తక ప్రచురణల సేవలను ప్రారంభిస్తూ కళాశాలకి చెందిన రచయితలకు వెన్నుదన్నుగా నిలిస్తూ వారి పుస్తకానికి ISBN నెంబర్ తో పాటు, సాంకేతిక సహాయం పీఠం ద్వారా అందిస్తున్నాం అని తెలుపుటకు సంతోషిస్తున్నాం.

ఇందులో భాగంగా తొలి ప్రయత్నంగా వస్తున్న 'నా మదిలో' పుస్తక రచయిత డా.మోతుకు శ్రీనివాస్,అధ్యాపకులు,ఎమ్మెస్సీ బాటనీ గారికి నా హృదయ పూర్వక శుభాభినందనలు తెలియజేస్తున్నాను.



సి.హెచ్.ప్రసాద్
(ప్రిన్సిపాల్)

# సృజనశీలి



ముందుగా తన కవితలన్నింటినీ సంపుటీకరించి అంతర్జాల పుస్తకంగా తీసుకు వస్తున్న డాక్టర్ మోతుకు శ్రీనివాస్ గారికి శుభాకాంక్షలు. వృత్తిరీత్యా వృక్ష శాస్త్ర అధ్యాపకులు అయినప్పటికీ ప్రవృత్తి రీత్యా సాహిత్య సృజన చేయడం అభినందనీయం. మనసులో మెదిలే ఆలోచనలకు అక్షర రూపం దాల్చాలంటే ఎంతో మేధోమథనం చేయాల్సి ఉంటుంది.అలాంటి తన మనసులో వచ్చిన ఆలోచనలకు అక్షర రూపం దాల్చి 108 కవితలుగా రచయిత మన ముందుంచాడు. సంఖ్యాపరంగా 108కి హిందూమతంలో ప్రాబల్యం ఉన్న సంఖ్య, అదృష్ట సంఖ్య శక్తివంతమైన సంఖ్య, శుభసూచకం కూడా. తన 108 కవితలు స్థూలంగా స్నేహానికి, ప్రేమకు, ప్రకృతికి, జ్ఞాపకాలకు సంబంధించినవి గా విభజించవచ్చు. ఇంకా తన కవితల ద్వారా పాఠశాల స్థాయిలో స్నేహం, కళాశాల స్థాయిలో ప్రేమ, కొంత పరిణితి చెందిన తర్వాత ప్రకృతి గురించి వృత్తిలోకి వచ్చిన తర్వాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నట్లు నా పరిశీలనలో అనిపించింది.

సరళమైన పదాలతో పాఠకునికి సులభంగా అర్థమయ్యే రీతిలో పద ప్రయోగం చేశాడు కొన్ని ఆలోచించి రాస్తే కొన్ని ఆశువుగా అప్పటికప్పుడు అల్లినట్లుతన కవితలలో ప్రస్ఫుటమవుతుంది. అక్కడక్కడ చిన్న చిన్న ఉపమానాలతో, అంత్య ప్రాసలతో తన కవితలను అలంకరించారు. తెలుగులో 'మోతుకు(మోదుగచెట్టు) మొదలారదు' అనే సామెత ఉంది. కాబట్టి మీ సాహితీ సృజన కూడా మోతుకు మోదుగు చెట్టు లాగానే చిగురించాలని భవిష్యత్తులో ఇంకా మంచి కవిత్వంతో సాహితీ ప్రపంచంలో మీకంటూ మంచి స్థానాన్ని ఏర్పరచుకొని మంచి కవిగా వృద్ధిలోకి రావాలని ఆశిస్తూ...

ఎస్.మహేందర్
(తెలుగు విభాగాధిపతి)

# నా మదిలో...



నా ఈ కవిత ప్రయాణం నేను ఇంటర్ సెకండ్ ఇయర్ లో ఉన్నప్పుడు మొదలైంది. మా క్లాస్మేట్ తన యొక్క గర్ల్ ఫ్రెండ్ ను ఉద్దేశించి రాయమని అడగగా నేను రాశాను. అది నాకు ఎంతో నచ్చడం మరియు నేను చెప్తుంటే నా తోటి విద్యార్థులు ఆ కవితను వింటూ అలానే నిలిచి ఉండిపోయారు. చప్పట్లతో నన్ను అభినందించారు. ఆ కవిత

నువ్వు జక్కాపూర్ రోడ్డు కాడ  
నేను జిల్లెల్ల క్రాసింగ్ కాడ  
మనల్ని కల్పించి బస్సు  
ఆ సమయంలో మురిసింది  
నా మనసు !  
క్లాసులు ఏగ్గొడుతు ఉంటాను  
నీ కోసం ఎదురు చూస్తుంటాను  
ఆర్టీసీ బస్టాండ్ లో నీ రాక కోసం !  
నేను ఇలా ఎలా ఉన్నాను అనుకోకు  
బ్లాక్ లో టికెట్స్ అమ్మి అయినా సరే  
చేసుకుంటాను నిన్ను నా రాణి !!.

ఇలా మొదలైన నా ప్రస్థానం డిగ్రీలో ఉన్నప్పుడు ఎన్నో కవితలు రాసే వాడిని. డిగ్రీ విద్యాభ్యాసంలో ఎక్కువగా పొలాల మధ్యన చదువుకునే అలవాటు ఉన్న నాకు అక్కడ ఎన్నో కవితలు రాయడానికి పునాది పడింది. పచ్చని చేలు పంటపొలాలు అంటూ రాయడమే కాకుండా ప్రేమ, భావన, ఉద్వేగ భరిత సామాజిక కవితలు ఎన్నో రాయగలిగాను.నేను డిగ్రీలో విహార యాత్రకు వెళ్ళినప్పుడు ఆ ప్రయాణాన్ని ఓ మధుర క్షణం అని ఒక పుస్తక రూపంలో రాసినప్పుడు సందర్భానుసారం ఒక కవితతో వర్ణించడం జరిగింది. అలా కొన్ని కవితలు రాయడం జరిగింది. నేను పీజీ విద్యాభ్యాసం కోసం కోచింగ్ కి వెళ్ళినప్పుడు అక్కడ నాలాంటి మనస్తత్వం గల కొందరు స్నేహితులు పరిచయం కావడం వారితో స్నేహం పెరగడం, వారి స్నేహాన్ని కవిత రూపంలో వ్యక్తపరచడం జరిగింది.

ఇక నేను పీజీ విద్యాభ్యాసంలో మరెన్నో కవితలు సందర్భానుసారంగా రాసి నా స్నేహితులకు వినిపించడం మరియు పత్రికలలో ప్రచురించడం జరిగింది. మా స్నేహితుల కోరిక మేరకు సందర్భం చెప్పగానే వెంటనే రాసి ఇచ్చేవాడిని.నాకు నచ్చిన కవితలలో మా మొదటి సంవత్సరం విద్యార్థులు ఫ్రెషర్స్ పార్టీలో అధ్యాపకుడిగా నన్ను చెప్పమన్నప్పుడు వ్రాసి వినిపించేసరికి ఎంతగానో ఆనందపడ్డారు. ఆ తర్వాత ఎప్పుడు ఆలోచన వచ్చినా ఇంటికి రాగానే ఆలోచనను పేపర్ పైన రాసే వాడిని. ఇలానే ఒకసారి కాలేజీలో కవితల పోటీకి రాయమన్నప్పుడు కొన్ని క్షణాలలోనే రాయడం,ఆ కవితకు ఒక చిన్న బహుమానం రావడం నాకు ఎంతో సంతోషాన్ని, సంతృప్తినిచ్చింది. ఆ గుర్తింపు వలన నాలో కూడా ఒక కవి ఉన్నాడా అనే భావన ఏర్పడింది.కానీ ఈ కవితలు అన్ని ఇలా ఒక పుస్తక రూపంలో వచ్చేసరికి నిజంగా నేను ఇన్ని కవితలు రాసానా అనే ఒక భావన నన్ను ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

**డాక్టర్. యం. శ్రీనివాస్**
యం.ఎస్.సి. బి.ఎడ్, పి. జి.డి.సి.ఎ,పి.హెచ్.డి.
వృక్ష శాస్త్ర అధ్యాపకులు
ప్రభుత్వడిగ్రీ&పి. జి కళాశాల సిద్దిపేట

# కవితా కుసుమం



లక్ష్యం కోసం కనే కలలు కమ్మనివే
కానీ చేరుకునే మార్గంలో ముళ్ళుంటాయి
భయపడి ఆగిపోతే
జీవితం ఒక ఎడారి
దాటి వెళ్ళగలిగితే
అందమైన పూలవనం.

సరిగ్గా ఈ విషయాన్ని ముందుగానే గ్రహించిన పుస్తక రచయిత డా. మోతుకు శ్రీనివాస్ తన జీవితాన్ని అద్భుతమైన పూలవనంగా మార్చుకోవడమే కాకుండా తన జీవితంలో అనుభవాలకు తెలుగు సాహిత్య పరిమళాలను జోడించి తన మదిలో దాగివున్న కళను 'నా మదిలో' పుస్తకంగా తీసుకురావడం సంతోషదాయకం. వృక్షం మనిషి బతకడానికి ప్రాణవాయువుతో పాటు పువ్వులు, కాయలు,పండ్లు ఇలా బాహు విధాలుగా సమాజానికి ఉపయోగపడుతుంది అలాగే నా విద్యార్థి డా.మోతుకు శ్రీనివాస్ వృక్షశాస్త్ర అధ్యాపకునిగా,పరిశోధకుడిగానే కాకుండా తనలో దాగి ఉన్న కళలను సమాజానికి కవితలు,చిత్రలేఖనం ద్వారా అందించే నిరంతర ప్రయత్నం గొప్ప విషయం.

'నా మదిలో'ని స్నేహం,ప్రేమ,ప్రకృతి,సందేశం,జ్ఞాపకం,బంధుత్వం ఇలా పలు అంశాలకు సంబంధించిన 108 కవితలను తన తొలి ప్రయత్నంగా తీసుకురావడం ఇందుకోసం కెవి రాఘవాచార్య స్మారక సాహిత్య పీఠం తోడ్పాటును అందించడం నా విద్యార్థి మరిన్ని విజయాలకి ప్రోత్సాహంగా నిలుస్తుంది.

నిత్యం ఇలాగే అభివృద్ధి పథంలో పయణించాలని ఆశీర్వదిస్తూ, నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

**ప్రొ.ఎం.అరుణ,**
ఎమ్మెస్సీ,పి.హెచ్.డి,
ప్రొఫెసర్ ఆఫ్ బాటనీ
డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్&కంప్యూటర్ సైన్స్,
ప్రిన్స్ పల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సారంగపురి
తెలంగాణ విశ్వవిద్యాలయం.

# మది పలికిన భావాలు



శ్రీ కె వి రాఘవాచార్య స్మారక సాహిత్య పీఠం స్థాపించి దాదాపు నాలుగు సంవత్సరాలు పూర్తయింది.2168 ఇతిహాస, పురాణ, వ్యాకరణ, ప్రాచీన ఆధునిక సాహిత్య, ఆధ్యాత్మిక, వేదాల వ్యాఖ్యానాలు పోటీ పరీక్షలకు పుస్తకాలు ఉన్న ఈ సాహిత్య పీఠం పరిశోధక కేంద్రంగా ఎందరో విద్యార్థులకు తమ తమ ప్రతిభను కవితలల్లో, వ్యాసాలల్లో, కథలు రాయడంలో,సిద్ధహస్తులయ్యారని అవుతుతున్నారని చెప్పడానికి ఉదాహరణకు ఈ మధ్య కాలంలో తీసుకొన్న సాహిత్య పురస్కారమే నిదర్శనం.అంతేకాకుండా కవితల ద్వారా కథల ద్వారా అనేక మంది విద్యార్థులు బహుమతులను, నగదు బహుమతులను అందుకుంటున్నందుకు సంతోషంగా ఉంది. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి అవుతున్న నేపథ్యంలో తెలుగు విభాగం నుండి ఆ దిశగా శ్రీ కె వి రాఘవాచార్య సాహిత్య పీఠం ద్వారా సాంకేతిక పరమైన బ్లాగ్ ను అభివృద్ధిపరిచి కళాశాల సాహిత్యాభిరుచి కలిగిన పూర్వ ప్రస్తుత విద్యార్థుల,సిబ్బంది నుండి రచనలు స్వీకరించి ప్రచురించే కార్యక్రమంలో భాగంగా మన కళాశాల పూర్వ విద్యార్థి ప్రస్తుత అధ్యాపకులు డాక్టర్ మోతుకు శ్రీనివాస్ వృక్ష శాస్త్ర అధ్యాపకులు కవితా సాహిత్యాన్ని అందించి ఒక పుస్తక రూపంలో తీసుకు రావడం సంతోషకరమైన విషయం.

మోతుకు శ్రీనివాస్ వృక్ష శాస్త్ర అధ్యాపకులు అయినప్పటికీ 'నా మదిలో..' మనసులోని భావాలను కవితల రూపంలో తీసుకురావడం గొప్పవిషయం. స్నేహం, కుటుంబం, ఉద్యోగ జీవితాలలో కలిగిన అనుభూతులను కవితలుగా పొందుపరచడం విశేషం

మన్నించు మిత్రమా
మర్చిపోలేని బంధమా
కలవాలని అనుకున్న
కలవలేక పోయినా
అనుకోని సమయాన....

కలవ లేదని తనకు తాను బాధపడి స్నేహానికి చెప్పలేక తనలో దాచుకోలేక కవితమాదిరి కార్య రూపాన్నిదాల్చింది.

పచ్చని చేలు
పంట పొలాల మధ్యన ,
పిచ్చుక గూళ్ళు ,
పక్షుల కిల కిల రాగాలు
ఈ అందమైన ప్రదేశాలు
ఆహ్లాదాన్ని పంచుతుంటే
ఎంతసేపైన ఇక్కడే ఉండాలనిపిస్తుంది
ఈ పచ్చిక మధ్యన గడపాలనిపిస్తుంది!

జీవితమనే ప్రయాణములో కష్ట సుఖాలు బంధాలు బాధ్యతలు విసుగు వైరాగ్యములతో విసుగెత్తిన సమయంలో పక్షి రవాల మధ్య పచ్చని చెట్ల మధ్య,పంట చేల మధ్య కొంత సమయాన్ని కేటాయిస్తే వీటిని మరచిపోయి నవజీవనానికి నాంది పలకవచ్చు అనే ఈ కవితలోని ఆంతర్యం చూస్తే చక్కని భావ కవి కనిపిస్తున్నాడు.స్పందించే హృదయం ఉంటే రచించడానికి పక్రియలెన్నో తెలుగు సాహిత్యంలో ఉన్నాయి.తేనె వంటి తెలుగు మాధుర్యాన్ని అందరికీ పంచడానికి వృత్తితో సంబంధం లేదని చెప్పడానికి పుస్తక రచయిత డా.మోతుకు శ్రీనివాస్ 'నా మదిలో' నిదర్శనం.

రచయిత తన కవితలను పుస్తకరూపంలో తీసుకురావడంలో కీలక భూమికను పోషిస్తూ కవితలను ఎం.ఏ.తెలుగు ద్వితీయ సంవత్సర విద్యార్థులు డిటిపి చేయడం విశేషం తద్వారా పుస్తక ప్రచురణకు సంబంధించిన మెళకువలు నేర్చుకోగలగడం తెలుగు భాష,సాహిత్యాభివృద్ధిలో నేటి యువత పాలుపంచుకోవడం శుభ పరిణామం.

చక్రహరి రమణ
అధ్యాపకురాలు,ఎం.ఏ.తెలుగు విభాగం

# కృతజ్ఞతలు

నా ప్రతి పనిలో నాతోడు ఉంటూ నన్ను ప్రోత్సహిస్తూ నా మిత్రుల యొక్క సలహాలు సూచనలు మరియు క్లిష్ట సమయంలో వారి యొక్క తోడ్పాటు నాకెంతో ఉపయోగపడ్డాయి. వారే నా బలం. నాతో చదువుకున్న చిన్ననాటి మిత్రులు అభ్యసించే సమయంలో నాతో చిలిపిగా అల్లరి చేస్తూ ఆటపాటలతో తోడుంటూ నాకు ఎంతో మనోధైర్యాన్ని సహకారాన్ని అందిస్తూ నన్ను ఉన్నతమైన వ్యక్తిగా తీర్చిదిద్దడంలో తోడ్పాటు అందించిన నా మిత్రులందరికీ ధన్యవాదాలు.

చిన్ననాటి నుండి నేను ఉన్న ఈ స్థాయి వరకు నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా విద్యను అందించిన నా ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు.

డాక్టర్ సిహెచ్ ప్రసాద్ ప్రిన్సిపాల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్ధిపేట గారికి,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.హుస్సేన్ గారికి,ఐక్యూఏసి సమన్వయకర్త డాక్టర్ సి.హెచ్.మధుసూదన్ గారికి,శ్రీ. ఎం.శ్యామ్ సుందర్ విభాగధిపతి బాటనీ గారికి,పిజి సమన్వయకర్త డాక్టర్ పి.అయోధ్య రెడ్డి గారికి,డాక్టర్ గోపాల సుదర్శన్ విభాగాధిపతి కామర్స్ గారికి,తోటి అధ్యాపకులకు మరియు అధ్యాపకేతర మిత్రులకు కృతజ్ఞతలు. అన్నివిధాల సహకారాన్ని అందించిన, అందిస్తున్న పి. జి అధ్యాపక మిత్రులకు దన్యవాదాలు.

ప్రొఫెసర్ ఎం అరుణ డిపార్ట్మెంట్ ఆఫ్ బాటానీ తెలంగాణ యూనివర్సిటీ నిజామాబాద్ కు నా కృతజ్ఞతలు నా పట్ల వ్యక్తిగత ప్రేమతో నాకు మార్గదర్శకత్వం చేస్తూ ప్రతి పనిలో సూచనలను అందిస్తున్నందుకు ధన్యవాదాలు.

**'అంకితం'** నా శ్రీమతి అనూషకి...నా హృదయపూర్వక ధన్యవాదాలు తను నన్ను చాలా ఓపికగా నా పని పట్ల ఏకాగ్రతతో ఎంతో ఆసక్తిగా మద్దతును తోడ్పాటును అందించిందనడంలో అతిశయోక్తి లేదు.పిల్లలు శ్రీనిక మరియు హిమాన్షులకు ఆశీస్సులు. నా తల్లిదండ్రులకు నమస్కారాలు.

నేను రాసిన ఈ అక్షరాలను ఒక పుస్తక రూపంలో తీసుకురావడానికి కృషి చేసిన చక్రహరి రమణ, పరుమల భరత్ గార్లకు దన్యవాదాలు. విద్యార్థినులు సాయి ప్రియ,మౌనిక లకు కృతజ్ఞతలు.

డా.కె.వి.రమణాచారి గారి సహకారంతో ప్రతిష్టాత్మకంగా నడుస్తున్న శ్రీ రాఘవా చార్య స్మారక సాహిత్య పీఠం నుండి 'నా మదిలో' అనే ఈ పుస్తకాన్ని అందరి అభిమానాలను ఆశీర్వాదాలను అందించే విధంగా అంతర్జాలం ద్వారా ముందుకు తీసుకువస్తున్న తెలుగు డిపార్ట్మెంట్ వారికి నాయొక్క వందనాలు.

డాక్టర్. యం. శ్రీనివాస్

# విషయసూచిక

| | |
|---|---|
| రాష్ట్రానికే ఆదర్శం | i |
| సృజన శీలి | ii |
| నా మదిలో | iii-iv |
| కవితా కుసుమం | v |
| మది పలికిన భావాలు | vi-vii |
| 1.స్నేహం | 1-23 |
| 2.ప్రేమ | 24-76 |
| 3.ప్రకృతి | 77-78 |
| 4.సందేశాత్మక | 79-99 |
| 5.జ్ఞాపకాలు | 100-103 |
| 6.బంధుత్వం | 104-108 |

చిరు దివ్వెలలో
చిరు మందహాసంతో
చిగురించిన ఓ చిరు నేస్తమా
నీ చిరునామా కోసం
వెతుకుతూ నా మనసు
క్షణాన్ని యుగాలుగా
కాలాన్ని భారంగా గడుపుతూ
వేచి ఉంది నా హృదయం!!

హృదయం అనే జీవితంలో
హృదయ స్పందన అనే స్నేహం
ఊపిరి అంటుంది నేస్తం
మరువనంటుంది ప్రియనేస్తం
కష్టాల కడలిలో
కన్నీరుమున్నీరవుతున్న సమయంలో
హృదయ స్పందన అనే నీ స్నేహం
తోడుంటానంటుంది నీ స్నేహం
కొండంత ధైర్యాన్ని ఇస్తుంది నీ స్నేహం!!

హలో నేస్తమా
నీకు అంత కోపమా
చిలిపి చేష్టల భంగిమా
నీవు ఇంకా ఆపుమా!!

మాలోని భయాన్ని పోగొడుతూ
నీకు తోడుంటాం అని పలికే
కొత్త బంధాన్ని ఏర్పరిచి
సరికొత్త ఆలోచనలతో
భవిష్యత్ ప్రణాళికలను
నిర్మించే బంధం ఈ స్నేహబంధం!!

మన్నించు మిత్రమా
మర్చిపోలేని బంధమా
కలవాలని అనుకున్న
కానీ కలవలేకపోయినా
అనుకోని సమయాన
ఈ చిరు కోపం నాపైన
తెలుసును కదా ప్రియ నేస్తమా
మరోసారి మన్నించుమా!!

కమ్మని కలల
కమనీయమైన
మధురానుభూతులను
కష్టసుఖాలను పంచె
ఈ బంధం మన స్నేహ బంధం!!

రా! నేస్తం
నింగి నేల ఏకమైనా
పంచభూతాలు కబురెట్టినా
మనసులోని భావాలను పలుకుతూ
మమతానురాగాలను పెంచుతూ
అంటోంది ఈ స్నేహబంధం !
అమృతం లాంటి
ఆ ఆరాధన
మనల్ని బంధిస్తుంది
మీ తోడు కావాలంటోంది!!

ఆశల తీరాలను చేరుకోకున్నా
అనంత శిఖరాలను కాకున్నా
నా జీవిత శిఖరాలను చేరాలని
నీ యొక్క స్నేహం జీవితాంతం లేకున్నా
నిమిషాలు సెకనులు అయినా
నాలోని ఆత్మస్థైర్యం పెంచాలని!!

My proudness is your friendship

My weakness is also your friendship

But

I don't know of your friendship

Because

Our friendship priceless!!

Arey ! I have some
Troubles in my thoughts
Your help me
Ideas of your ways
Given me such a
Moment of life time!

Oh! My dearest friend
I am feeling blind on my thoughts
You are the way for my eyes
Please help me to reach the goal
I will be the luckiest soul!

నీ స్నేహం

ఓ మదుర జ్ఞాపకం

నీ ప్రేమ ఆ జ్ఞాపకంలోని

ఓ చిన్ని క్షణం

నా జీవితం లోని ఎన్నో

క్షణాలకు మరో నిర్వచనం!!

ఆలోచనను అక్షరాలతో
కట్టిపడేస్తే అది కవిత
ఊహకు రంగులు
జోడిస్తే అది చిత్రం
శిలకొక రూపాన్నిస్తే
అది శిల్పం
స్నేహానికి ప్రాణం పోస్తే
అది నువ్వు !

మాధుర్యం అందించే
మకరందం స్నేహం
చిరునవ్వుల వరమిచ్చే
చిరు సందడి స్నేహం
ప్రోత్సహం అందించే
పరిపూర్ణ హస్తం
మరుపురానిది
మన స్నేహం మరవకు నేస్తం !

తపనపడి,తపించి,మదనపడి
మనసారా నా మనస్సు మందిరం లో
చిరస్మరణీయమైన నా ప్రియనేస్తం అనే
ఈ బంధాన్ని చూపించే మిత్రుని చూడు
స్నేహం యొక్క గొప్పతనం
ఆ ప్రేమకోసం తపనపడే
నా హృదయం యొక్క
ఆవేదన తెలుస్తుంది.

గాలి విస్తరిస్తుంది ...
అది ప్రకృతి సిద్ధం
పువ్వు పుష్పిస్తుంది ...
అది సహజ సిద్ధం !
రాలిన ఆకు చిగురిస్తుంది ..
అది ప్రకృతి సిద్ధమే !
ఉదయించిన సూర్యుడు
వెలుగును ప్రసాదిస్తాడు
అది సహజ సిద్ధమే
కానీ అలాగే విరిచిన స్నేహం
ఆకుల చిగురించి పుష్పంలా
పరిమళించి
గాలిలా విస్తరించి
సూర్యునిలా
వెలుగొందాలని నా అభిప్రాయం...

ప్రవహించే సెలయేరు చూస్తే అనిపిస్తుంది
మన స్నేహం నిరంతరం అలా సాగిపోవాలని
పుష్పించే పువ్వులను చూస్తే అనిపిస్తుంది
మన మధ్య స్నేహం అనే పరిమిళం పరచాలని !
కడవను చూస్తే అనిపిస్తుంది
వాన స్నేహం నిండుగా ఏ లోటు లేకుండా ఉండాలని !
చుక్కల్లో చంద్రున్ని చూస్తే అనిపిస్తుంది
అందరిలా కాకుండా అందరికంటే ఆదర్శంగా ఉండాలని !
చిగురించే పచ్చని చెట్లను చూస్తే అనిపిస్తుంది ....
మన స్నేహంలో ఎన్ని శిశిరాలు వచ్చిన
మోడు వారి పోవద్దు అని
కలకాలం పచ్చగా ఉండాలని !

స్నేహం అనే పూతోటలో
విరిసిన మల్లెలా మీరు
పరిమళం అనే సుగంధంతో
మీ మిత్రుత్వాన్ని అందరికి
పంచుతుంటే
విరబూసిన మీ దరహాసంతో
చిరునవ్వులు చిందిస్తుంటే
ఆకర్షితులు కానివారు ఎవరు
అనురాగంను కోరుకోనివారెవ్వరు !!

ఎద లోపల
ఏ మాయనో
మనసుకు తెలిసిన వ్యదనీదైతే
నీకు తెలిసేలా ఎలా చెప్పాలి
రోధిస్తున్న హృదయాన్ని
ఎలా ఓదార్చాలి.
దూరమవుతున్న స్నేహితుడిని/స్నేహితురాలిని
తలుచుకుంటూ
మదన పడుతున్న నా మనస్సుకు
మాటలతో ఎలా బ్రతిమాలాలి
కలసిన ఒక మాసంలోనే
మనది మంచి స్నేహం అని
నేననుకున్న
పంచే స్నేహం లో చేరిసగమై
గడిపిన ఈ కొద్దిరోజులకన్న
దూరమైన మన ఇద్దరి మధ్య
యుగాలవరకు తెగని
స్నేహానికి పునాది నువ్వే కదా ప్రియనేస్తం !!

విరిసింది మా మధ్య బంధం
వెన్నెల రాత్రుల్లా
కలిపింది మా అందరిని స్నేహం
వర్షపు జల్లులా !!
అభ్యుదయంతో అందరం
అడుగులు వేస్తున్నాము ముందుకు
విజయాలను చేరుకోవాలనే
ఆశయాలను నెరవేర్చుకోవాలనే
దృఢసంకల్పంతో,ఐకమత్యంతో
ఇదే మా ఆయుధం
ఎన్నో విజయాలకు చిహ్నం !

భయపడకు నేస్తం
ముంచుకొస్తున్న నీటి ప్రవాహాన్ని చూసి
భయపడకు నేస్తం
ముసురుకున్న చీకటిని చూసి
భయపడకు నేస్తం
నీ పై పెరుగుతున్న ఒత్తిడిని చూసి
ఎందుకంటే నీ ప్రతిరూపం వుంది
నా కళ్ళలోన

నీ స్నేహం

ఓ సుమధుర జ్ఞాపకం

నీ ప్రేమ అ జ్ఞాపకం లోని

ఓ చిన్ని క్షణం

నా జీవితం లోని ఏన్నో

క్షణాలకు మధుర అనుభవం

ఓ మిత్రమా
ఎక్కడ ఉన్నావో తెలియదు కానీ
నా కోసం వున్నావనిపిస్తుంది
ఎలా ఉన్నావో తెలియదు కానీ
నా మనస్సు నీ రూపాన్ని
చిత్రీకరిస్తుంది
ఎప్పుడు చూస్తానో తెలియదు కానీ
నీ రూపాన్ని ప్రకృతి చూపిస్తుంది
ఎన్నడూ కలుస్తానో తెలియదు కానీ
నీవు నాలో వున్నట్టు అనిపిస్తుంది
క్షణం క్షణం గుర్తుకు వస్తున్న
ప్రతి క్షణం నన్ను వెంటాడుతున్న
చిన్న నాటి అనుబంధం మరువనది
నీతో స్నేహం చెరగనిది !!

కన్నులలో బంధించా
కమనీయ నీ రూపాన్ని
మనసులో బంధించా
మధురమైన నీ భావాన్ని
చిలిపి చేష్టలతో చూపించా
నీ పై గల అనురాగాన్ని
నాలో దాగున్న నీ జ్ఞాపకాలని!!

చుక్కల్లో చూసా
నీ ప్రకాశవంతం
మబ్బుల్లో వెతికా
నీ అందమైన రూపం
నీ మనసును అడిగా
నాపై నీ అభిప్రాయం
మన స్నేహం కోసం
వేచి ఉంటా ఈ నవ వసంతం!!

నా ఆశ

నీ మదిలోని భావన
నా మనసులో చేరేలోపే
నా ఊహ నీ ఎదను మీటి
నీ లోని అంతర మధనాన్ని
అర్థం చేసుకొని నాకు చేరాలని!!

ఎదో ఒక క్షణం
నిన్ను చూసిన గుర్తు
ఎదో ఒక సమయం
నీతో గడిపిన గుర్తు
ఎదో ఒక కాలం
నీ గూర్చి ఆలోచించిన గుర్తు
ఎదో ఒక సంఘటన
నీతో జరిగిన గుర్తు
ఎదో ఒక సందర్భం
నిన్ను మర్చిపోవాలని గుర్తు!!

చల్లని చంద్రుని నీడలో
ఎగసిపడే కెరటాలతో
ఊసులాడే నీ మనసు
సొగసరి ఆలోచనలతో
నాతో కలుపుగోలుగా
నా ఒంటరి తనాన్ని పోగోడుతూ
నీ జంటలో జతగా
కొండంత అండనిచ్చింది
నా మనసుకు ఊరట నిచ్చింది!!

ప్రియా! రా!

చిల్లరి నీ పనులతో
నాలో అల్లరి రేపి
మన అల్లరి చేష్టలతో
మనసంత  మైమరుపులతో
నీ చూపులతో కవ్వించే
నా చేతలలో చూసి
తన్మయత్వంలో పులకరించిన
నీవు ముద్దులతో మురిపించిన క్షణాల్ని
నేను జీవితంలో మర్చిపోలేని  క్షణాలు!!

నీ మాటలలోని తియ్యదనం
నీ కళ్ళలో కవ్వింపు తనం
నీ చేతులలోని అల్లరితనం
నీ ప్రేమలోని మధుర క్షణం
నీ స్నేహంలోని గొప్పతనం
నీకోసం వేచిన ఒంటరితనం
నీకై పడిన గట్టుతనం
నీ అలకలోని సొగసరితనం
నీ కోపంలోని చురుకుతనం
నాకెంతో ఇష్టం
అందుకే నిన్ను మరువడం కష్టం!!

తడబడే భావనలతో
కొట్టుమిట్టాడుతున్న ఈ అభాగ్యుడికి
నీ ప్రియ హస్తాన్ని అందించి కరుణించలేవా !
ఆకలికి అలమటిస్తున్న ఈ అనాథుడికి
నీ అధరామృతం అందించలేవా !
విరహంతో వేగిపోతున్న
ఈ పరధ్యానుడికి
నీ కౌగిలింతలో బంధింపచేయలేవా
అధరామృతం కోసం
ఆరాటపడుతున్న ఈ చిన్న పాపాయికి
నీ మాతృత్వాన్ని కొంచెం చూపించలేవా
కారు మబ్బుల చాటున
కవ్విస్తున్న చంద్రుడిని సైతం
మైమరిపించే నీ నయనాలతో
మరో లోకాన్ని చూపించలేవా!!

నాకే తెలియట్లేదు

ఎమిటో ఈ ఆలోచన

ఎందుకో ఈ ఆలాపన

ఎంత చెప్పిన వినది

ఈ మనస్సు

ఏమి చేసిన మరట్ల

ఎం చేయాలో తోచట్ల!!

మరపు రాని మరచిపోలేని
బంధం నీదైతే...
మాటలలో తెలుపలేని
అనురాగం నీదైతే...
నా యదను మీటిన
స్వరం నీదైతే...
ఈ నూతన వసంతంలోని
తియ్యని చెలిమి నీదైతే...
నా ఆశయాల తీరాలకు
సపోటు నీ స్నేహం అయితే...
ఈ నూతన సంవత్సరం కొత్త పులకరింత
జీవితంలో మర్చిపోలేని ముద్దుల పంట!!

హృదయస్పందన నీదైతే
అందులో ఊపిరి నీస్నేహం
ఆశయాల గమనంలో తోడు నీ స్నేహం
జీవితం లోని ఆనంద క్షణాలు నీ స్నేహం
ఈ నూతన సంవత్సరంలోని
ఓ మధురక్షణం నీ స్నేహం!!

కారు మబ్బులు కమ్ముకున్న వేళ
చల్లనిగాలి స్పృశించిన వేళ
మధురమైన దైవారాధన
నన్ను తాకిన వేళ
నా నయనాలు మేల్కోవద్దని
గోల చూపిన వేళ
అందమైన ఓ దృశ్యం
నా మదిలో మెదిలిన వేళ
ప్రతి ఉదయం ఒక ఆనంద క్షణం
నా ఆలోచనలకు మూలధనం !!

ఓ మేఘమా
ఒకసారి జాలువారుమా
నీతో కలిసి పరవశించాలని
ఒక చిన్న కోరిక సుమ!!

అందమైన ఓ స్పర్శ
నన్ను అలా తగులుతుంటే
ఆ మత్తులో నా మనసు
ఊగిసలాడుతుంటే
కవ్వించే ఓ తుంటరితనం
నన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తుంటే
ఏదో తెలియని ఓ చిలిపి ఆశ
నన్ను నీతో  కలిపింది
నీతో ఒక బంధాన్ని ఏర్పరచింది !!

ముసి ముసి నవ్వులలో మురిపించే
చిరునవ్వులలో చిందించే
అల్లరి ఆటలతో,ఆనందపరిచే
ఆ చంటి పాపాయిని చూస్తే
ఇంత అందమైన స్వేచ్ఛ
ఉంటుందనిపిస్తుంది
ఈ లోకంలో!!

ఓ ప్రియతమా!
మనసులోని బాధని
మదనపడి బయటపడిన
నీ యదలో నా చోటుకోసం
ఎగసిపడి నిన్ను చేరిన
కంటి చూపుతో ప్రశ్నిస్తావు
ఎందుకో..!
నీ ప్రేమకు నన్ను దూరం చేస్తావు!!

నేను నీ కోసం ఆలోచించాను

నేను నీ కోసం తాపత్రయపడ్డాను

నేను నీ కోసం ఎదురుచూడను

నేను నీ కోసం ఏడ్వను

నేను నీ కోసం చచ్చిపోను

నేను నీ కోసం మర్చిపోను

నేను నీ కోసం చివరి క్షణం వరకు

గుర్తుపెట్టుకుంటాను

ఎందుకో తెలియదు

నేను నీ కోసం నా ఆలోచనలో బ్రతుకుతాను !!

ప్రియతమా!

నీ పెదాలపై చిరునవ్వు కోసం
ఎన్ని కష్టాలయిన ఎదురించనా..
నీతో గడిపే క్షణం కోసం
ఎన్ని యుగాలయిన వేచి చూడనా..
నువ్వే నా ఇష్టం అయినప్పుడు
నీ కష్టాన్ని నా ఇష్టంగా మలుచుకోనా..
అసలు నా శ్వాస నా ప్రాణం నీవైనప్పుడు
నిన్ను విడిచి ఉండగలనా నేస్తమా..
నా ప్రియ బంధమా!!

ప్రియా..!
నీ అందం ఒక అద్భుతం
నీ చిరునవ్వు ఒక అమృతం
నీతో స్నేహం ఒక గొప్ప అవకాశం
నీతో గడిపిన క్షణం స్వర్గం
నువ్వు లేని లోకం నాకు శూన్యం!!

చూడు నేస్తం!

నా ప్రతి ఆలోచన నీవై

నా ప్రతి ఉదయం నీ శ్వాసై

నా ఊపిరి నువ్వై

నా గమ్యం, నా ధ్యేయం నువ్వై

అందుకే ఈ నా ప్రపంచంలో

నాది ఏదైన ఉంది అంటే అది నువ్వే!!

మత్తెక్కించే నీ చూపు
కవ్వించే నీ పెదాలు
రెచ్చగొట్టే నీ సోయగం
మురిపించే నీ మాటలు
మైమరపించే నీ అందం చాలు
నన్ను నేను మరచిపోవడానికి
నీకు బానిస కావడానికి!!

నా హృదయం ఊహాలోకంలో విహరిస్తుండగా
నింగిలోని తారల ప్రత్యక్షం అయ్యావు
ఆ రూపం మనస్సు నిండే సరికి మాయమైనావు
మనస్సు మీటిన ఆ రూపం ఎవరిది
అని పరిపరి విధాల తలచగా,
నీటిలో నా ముఖానికి బదులుగా నీ ప్రతిబింబాన్ని చూసాను
అందమైన ఆ రూపాన్ని దోసిలిలోకి తీసుకుందామనే సరికి
అలల తడికి అదృశ్యమైనావు.
మనస్సు మెచ్చిన రూపాన్నిఅనేక రకాల అనుకరించగా
నా గుండెలోనే గుడి కట్టావు.
ఆ గుడిని చూసి అదృష్టవంతుడననుకుని
కనులు తెరిచే సరికి స్వప్నంలా కరిగిపోయావు.

గడిచిన గత రోజుల
నీ చిలిపి స్నేహానికి తొలిమెట్లు
రాబోతున్న కాలం మన
మమతానురాగాలకు అల్లికలు
గత పండుగ కాలం వరకు
ఉన్నాము నువ్వు నేను
ఒకే చెట్టుపై ఉన్న రెండు పక్షులా
నీ మనస్సు తెలుసుకొని
దానిని పంచుకొని
నా మనస్సు నిండా నింపుకొనే
సరికి వచ్చింది
ఈ కొత్త ప్రేమ వసంతం
నీ ప్రేమలో
నా మనస్సు నిండ నింపుకున్న
నీ చిలిపి చేష్టల అల్లరి ఆటల
తొలిపలుకుల మాటల,మమతల
కోపతాపాలను అందుకో !
ఈ ప్రేమ పండుగ మన మధ్య
ఎన్నటికి ఇలానే పౌర్ణమి
తర్వాత అమావాస్యల
చీకటి వెనుక వెలుగులు
జీవితాంతం రావాలని !!

ఓ మనసా!
కవ్వించకే అందమైన
నీ ముఖబింబంతో...
ఓ ప్రియతమా మైమరిపించకే
నీ యొక్క చిరునవ్వుతో...
అన్ని కలగలిసిన నీ రూపం
శ్రీశ్రీ రాసిన కవితల నిలువుటద్దం
నిన్ను చూసి నన్ను మరిచి
నీతో ప్రేమాకాశంలో విహరిస్తున్న!

రెండు మనస్సులను కలిపే బంధం ప్రేమ
రెండు తనువులను దగ్గరకు చేర్చేది ప్రేమ
ఆది అందిన వారికి ఆనందం
దక్కని వారికి మిగుల్చుతుంది విషాదం.
కష్ట,సుఖాల కలయిక దీని నైజం
ఆప్యాయత అనురాగం దాని సొంతం
దీని సహాయంతోనే చేరుకుంటారు ఎన్నో గమ్యాలను
చేజారితే చేస్తుంది బికారులను
మన ప్రేమ ఎప్పటికైనా ఎదుటివారిని
చేరదీసేదిగా ఉండాలి తప్ప
బికారులుగా మార్చేదిగా ఉండరాదు.

పుష్పించిన పుష్పం రాలుతుంది .
ధరణి అనే తన నేస్తాన్ని కలవడానికి
ఏర్పడ్డ మేఘం పరుగిడుతునే ఉంటుంది .
వర్షం అనే కొత్త బంధాన్ని ఏర్పర్చాలని
ఎంత దూరం ప్రయాణించిన పక్షి
తన గూటినే చేరుతుంది .
తోటివారి మధ్య ఆత్మ బంధుత్వాన్ని
పెంచడానికి అలాగే ...
నా మనసు ఎదురుచూస్తునే ఉంటుంది ,
నా స్నేహాన్ని పంచుకోవడానికి పుట్టిన
ప్రియనేస్తాన్ని కలవడానికి .....

నా జీవితం ఒక సంద్రమైతే
అందులో ఎగిసిపడే అలలు
నువ్వు అందించిన స్నేహమే.
నా అంతరంగంలో ఉప్పొంగే తరంగాలు
మన స్నేహాన్ని గూర్చిన కలలే తలపులే
ఆశల ఊసులు మూతకట్టుకొని
ఉవ్వెత్తున పొంగుతూ వచ్చిన అలలే
ఇసుక రేణువులను చూసిన తన్మయత్వంతో
మాటలు మరిచి వెనుతిరిగి వెళ్లిపోయినట్లు
ఎన్నోన్నో ఆశలతో నీ స్నేహం కోసం ఎదురుచూస్తున్న
నీ యొక్క సహచర్యంతో అన్ని మరిచిపోతున్న
ఆనందంగా ఉండగలననుకుంటున్న...

నువ్వు చూడకపోయిన
నువ్వు మాట్లాడకపోయిన
నీ జ్ఞాపకాలు నన్ను
నిన్ను మరవనివ్వకుండా
ఎల్లప్పుడు నీ జ్ఞాపకాలు
నిన్ను తలచి తలచి
అనుక్షణం నిన్ను చూడాలని
నా మనస్సు పరితపించి
నిన్ను కలవాలని నా హృదయం
చేరుకునే చేష్టలు  లేవు,
పడని పాట్లు కొంత కావు...

మనస్సు నీటిపై తేలియాడే పువ్వులాంటిది
అలల తాకిడికి అది ముందుకు వెనుకకు
ఆనందంగా కదులుతుంది ...
దానికి తెలియదు దానిని బయటకు నెట్టుతోందనీ ...
అలానే నా మనస్సు అందరూ
నా వారు నన్ను ఆనందింపజేసేవారు
అనుకుంటోంది కానీ
క్షణం ఆనందం వెనుక
కొండంత విషాదం మిగుల్చుతోందని తెలియదు...

మనసులోని భావాలను పంచే
మమతానురాగాలను పెంచే
నాకై పరితపించే
నా సుఖ సంతోషాలను
తనదిగా భావించే
మనసొకటుండేన
అదే నా భాగ్యం !

మీ పరిచయం ఓ మధుర స్వప్నం
మీ స్నేహం సుందర స్వప్నం
ఎన్ని జన్మలదో ఈ బంధం
మిమ్మల్ని వీడనంటుంది నా హృదయం !

వెన్నెల విరిసింది
వెలుగు పంచడానికి !
పుష్పం వికసించింది.
పరిమళం వెదజల్లడానికి !
మయూరం పురి విప్పింది .
నాట్యం ఆడడానికి
నా మనసు ఉరకలేసింది
నిన్ను చేరడానికి !

ఓ ప్రియ !
వేచివుంది హృదయం
యుగాల తరబడి నీ ప్రేమకోసం
మదనపడుతుంది మనస్సు
ఒంటరితనం పోగొట్టి
నీ జంటకోసం
నడవంటుంది నా పాదం
జంటగా ఏడడుగులునడవడం కోసం
పరితపిస్తుంది పెదవి నీ మాటల తియ్యదనం కోసం
రా ప్రియా !
ప్రేమ అనే వర్షపు జల్లులో తడిసిపోదాం
పెళ్లి అనే బంధంతో ఒక్కటవుదాం !

ఆకాశంలో నెలవంక అందంగా
తన తేజాన్ని వెదజల్లుతే
నాకు తోచింది
నీ అందం తనను మించుతుందనే !!
కొమ్మల చాటున కోయిల కూస్తుంటే
నాకు తలచింది
నీ స్వరం తనను మురిపిస్తుందనే !
చిందించే నీ చిరునవ్వులు
నా మనస్సు దాసోహం అవుతుందని !

నువ్వంటే నాకిష్టం
నీ నవ్వంటే ఎంతో ఇష్టం
మాటలతో నీ తోటి వేగటం కష్టం
అందుకే నీ ముందు ఈ మౌనవ్రతం
మత్తుఎక్కించే  నీ అందం
నీ చిలిపి చేష్టల పరువం!
ఎలా మరువగలం
నీతో గడిపిన ఆ సమయం
అత్యంత ఆహ్లాదకర క్షణం !!

సాయంకాలం సమయాన
సంధ్యా వేళలలో
ఎగిసిపడుతున్న అలలను చూస్తు
మురిసిపోతున్న నా మనస్సు
తన్మయత్వంతో కనబడిన
నీ రూపాన్ని చూసి
ఒక్క క్షణం ఆగిపోయినట్లైంది
ఒంటరిగా కూర్చున్న నాకు
నీకు నేనున్నానని చూసిన
నీ చూపులో నా కోసం
ఒక్క ప్రాణం వుందని
నా ప్రాణం తిరిగొచ్చింది.

మూగబోతుంది ప్రియనేస్తం
నా మనస్సు
నీ ప్రేమకోసం ఎదురుచూసి
కన్నీరవుతున్న నా హృదయంను చూసి!
మూగబోతుంది ప్రియనేస్తం
నా మనస్సు
ఒక్క క్షణం నీ ఒడిలో
సేదతీరనందుకు
ఆ లాలనా  మాధుర్యం తెలియనందుకు!
మూగబోతుంది ప్రియనేస్తం
నా మనస్సు
మధుర క్షణాలను నింపుతుందనుకున్న
నీ స్నేహం దూరమవుతున్నందుకు !!

నా హృదయం తన స్పందనని మరిచిన
నా ప్రాణం శ్వాస మరిచిన
నువ్వు నన్ను మరిచిన
నేను మాత్రం నిన్ను మరవను!!

ఒసేయ్ !

నిద్రిస్తున్న నా హృదయాన్ని మేల్కొలిపి
నిర్మలమైన నా మనస్సును గాయపరిచి
చిరుదరహాసంతో చిందిస్తున్న

నిన్ను...

భవిష్యత్ అనే విషసర్పం
కాటువేయక మానదు!!

మనస్సు మురిసిన క్షణాలు అంటే
అది నీ చిలిపి చేష్టలతో
నన్ను ఉక్కిరి బిక్కిరి చేసిన క్షణాలే!
అప్పుడెప్పుడో అలిసిన
నా మనసుకు ఊరట కలిగింది అంటే
అది నీ సన్నిహితంలో గల చొరవే!
ఇప్పటికి నా మనస్సు
ఆనందంగా ఉంది అంటే
అది నా మనస్సులో భద్రంగా
ఉన్న నీ జ్ఞాపకాలు!

తియ్యని నీ గొంతు నన్ను
పలకరిస్తుంటే ఏదో తెలియని బంధం
నన్ను పిలిచిందనిపించింది !
గల గలా నీవు మాట్లాడుతుంటే
సెలయేరు ప్రక్కన కేరింతలు
కొడుతుందనిపించింది !
సంతోషంతో నీవు నవ్వుతుంటే
ఆ క్షణాన నీ పెదాలపైన
ముత్యం లాంటి చిరునవ్వును
చూడాలనిపించింది ,
అది ఎల్లప్పుడూ అలానే ఉండాలని ఆశించింది !

మనసు మురిసినది
నా ప్రేమను అంగీకరించినప్పుడు !
ఆనందం వేసినది
నీ పెదాలపై చిరునవ్వును చూసినప్పుడు !
గర్వం వేసింది
నా ప్రక్కన నీవు ఉన్నపుడు
ఆహ్లాదం వేసింది నీ చిలిపి చేష్టలతో నన్ను
ఉక్కిరి బిక్కిరి చేసినప్పుడు
ఒంటరిగా తోచింది
నీవు నన్ను విడిచి వెళ్ళినప్పుడు
నీస్నేహపూరిత ప్రేమను పంచనపుడు !!!

ఎగసిపడే అలలో ఏముందో
నాకు తెలియదు
కానీ
ఊసులాడే నీ మనస్సులో
మాత్రం చోటుందనిపిస్తుంది
నా దగ్గర ఉన్నప్పుడు
మాట్లాడకపోతే
మాటలు ఊహలే అనుకున్న
కానీ
నీ మూగ సైగలతో మన
స్నేహానికి
బాటలు వేస్తున్నట్లనిపించింది ...
ఒంటరి తనం ఎలా ఉంటుందో తెలియదు
కానీ నీవు లేని జీవితం చీకటి పెనవేసినట్టుంది

నీవు వర్షం అయితే
అందులో చినుకునవుతా
నీవు సంద్రంమైతే
అందులో ఎగిసిపడే అలనవుతా
నీవు వీణవైతే
అందులో పలికే రాగాన్నావుతా !
నీవు ప్రాణం అయితే
అందులో నీ ఊపిరినవుతా !

పరిచయం ఎలా అయిందో
ఏమో తెలియదు
కాని నీ మనస్సులో మాత్రం
నాకు చోటుంది !
నా మాటలను ఎలా తీసుకున్నావో గాని
నీ మాటలతో మాత్రం
నాకు గౌరవం ఉంది !
అల్లరిగా ఎలా  గడపాలో
ఏమో గానీ
నీతో అల్లరిగా వుండాలని ఉంది !
చొరవ ఎలా ఉంటుందో నాకు తెలియదు
కాని నీ చొరవలో
ఒక్క క్షణం గడపాలనిపిస్తుంది !!

ప్రియ ! ఒంటరినైనా నాకు
జంటగా దొరికింది నీ ఆలోచన
శ్వాసే  కష్టం ఐనా నాకు
ఊపిరి పోసింది నీ బావన
మొద్దు బారుతున్న నా
మెదడుకు పనిచెప్పింది నీ మూగ ప్రేమ
నీడే కరువైన నాకు
కళ్ళ ముతలో దాగిన నీ ప్రతి రూపాన్ని
చూసి హృదయాన్ని పురకలేస్తూ
నిన్ను కలవాలనే తలంపు లో
మనస్సు మనస్సులో లేదు నేస్తం !
కనులు తెరవనంటున్నాయి ప్రియనేస్తం !!

కండ్లతో కళ్ళు కలపమంటావు
కన్నులతో కవ్విస్తావు
మాటలతో మాటలు కలపమంటావు
మాటలతో నా మనస్సు మురిపిస్తావు
నీ చిలిపి చేష్టలతో ఉక్కిరి బిక్కిరి చేస్తావు
క్షణం విడిచి వుండనంటావు
నీ అణువులో అనువై వుంటానంటావు!
ఆ మరుక్షణం నా నుంచి అదృశ్యం అవుతావు

నీ వల్లే నీ వల్లే
మనస్సు మారిపోయింది
మంచులా కరిగిపోయింది!
నీ వల్లే నీ వల్లే
ఒంటరి తనం నిద్రిస్తున్న నాకు
జంటగా నీ ఆలోచన దొరికింది !
నీ వల్లే నీ వల్లే
దుఃఖం లో కొట్టు మిట్టాడుతున్న
నాకు ఆనందం దొరికింది!!
నీ వల్లే నీ వల్లే
మోడువారుతున్న జీవితం
చిగురుటాకులా చిగురించింది !!
నీ వల్లే నీ వల్లే
నాకు తోడు దొరికింది
జీవితం సార్థకం అయింది.

ప్రియా!నీ అందం ఒక అద్భుతం
నీ చిరునవ్వు ఒక అమృతం
నీతో స్నేహం ఒక గొప్ప అవకాశం
నీవులేని లోకం శూన్యం !!

కలవరపడుతోంది
కరిగిన కాలం లో
చెరగని నీ
చిరు గుర్తులు
మధురానుభూతులు
మనస్సు పిండి
నిన్ను చూడాలనే
తపనలో
క్షణాన్ని యుగాలుగా
గడుపుతూ
నీ స్నేహం అనే ఊపిరి తో
గడుపుతుంది నేస్తం
బ్రతకమంటుంది ప్రియనేస్తం!!

ఓ ప్రియతమా !

మనసులోని భావన

మదనపడి బయటపడిన

నీ యెదలో నా చోటు కోసం

ఎగిసిపడి నిన్ను చేరిన

కంటి చూపుతో ప్రశ్నిస్తావు

ఎందుకు నీ ప్రేమకు నన్ను దూరం చేస్తావు

ఎగిసి పడే అలలో

ఏముందో నాకు తెలియదు

కానీ

వూసులాడే నీ మనస్సులో చోటు వుందనిపిస్తుంది !

నా దగ్గర వున్నపుడు

మాట్లడకపోతే

మాటలు లేవనుకున్న

కానీ

నీ మూగ సైగలతో మన

స్నేహానికి బాటలు వేస్తునట్లుఅనిపించింది

ఒంటరి తనం ఎలా వుంటుందో

తెలియదు కానీ

నీవు లేని జీవితం చేకటిలా వుందనిపిస్తుంది

నిన్ను తలచిన వేళా
మనస్సు మురుసినది!
నీ జ్ఞాపకాలు నన్ను వెంటాడినవి !
నీ చెలిమి లోని మాధుర్యం
నీ దూరంలో తెలిసినది !
నన్ను ఒంటరిని చేసినది !!

పచ్చని చేలు

పంట పొలాల మధ్యన,

పిచ్చుక గూళ్ళు,

పక్షుల కిల కిల రాగాలు

ఈ అందమైన ప్రదేశాలు

ఆహ్లాదాన్ని పంచుతుంటే

ఎంతసేపైన ఇక్కడే ఉండాలనిపిస్తుంది

ఈ పచ్చిక మధ్యన గడపాలనిపిస్తుంది !

చేనులో వంగింది పడుచు

ప్రొద్దున్నుండి సాయంత్రం దాక,

బుక్కెడు బువ్వ కోసం

కాయెడు కష్టం చేస్తు

కుటుంబాన్ని నెట్టుకొస్తున్న

ఓ రైతమ్మ నీ కివే నా

పాదాభివందనాలు !!

శిల్పంది కాదు గొప్పతనం
దానిని అలా మార్చిన శిల్పిది
విద్యార్థిది కాదు గొప్పతనం
అతనిని అలా తీర్చిదిద్దిన ఉత్తమ
ఉపాధ్యాయునిది
ఆ గొప్పతనం!

మేలుకో ఓ యువత

చిల్లరి చేష్టలు,

అల్లరి ఆటలు కాదు

చిగురించే ఆశలు,

భవిష్యత్ బాటలు

వ్యసనాలను వీడుకో

ఆదర్శాలను ఎంచుకో

గుట్కాలు,సిగరెట్లు,

సినిమాలు,బేకరీలు కాదు

బడిలోనే నీ భవిష్యత్

ఉందని తెలుసుకో

నీ జీవితాన్ని సక్రమంగా మార్చుకో!!

పిల్లలు ఎదగాలి
మీరు ప్రతిభ గల విద్యార్థిలా
ఎదిగిన కొద్ది ఒదగాలి ఒక చెట్టులా !
తడబడే అడుగులతో చిలిపి చేష్టలతో
అల్లరి ఆటలతో ' స్కూలుకు వెళతాం '
అంటూ పరుగులు తీస్తూ
కొత్త డ్రెస్ ,
కొత్త పుస్తకాలను
కొత్త బ్యాగులో వేసుకొని
స్కూలు అనే మందిరానికి బయలు దేరుతూ
నెరవేరాలి నీ తల్లిదండ్రుల ఆశయాలు ,
నిర్మించుకోవాలి మీ జీవితానికి పునాదులు ,
గురువులే మీకు ఆదర్శాలు ,
చేసుకోవాలి మీ జీవితాలు సుఖమయాలు !

పిల్లలు మీరే రేపటి
భవితకు దివ్వెలు
అమ్మ అనే పిలుపును మాని
అ అనే అక్షరంతో పాఠశాలకు వస్తూ
ఉపాధ్యాయులనే తల్లిదండ్రుల మధ్యన
విద్యయనే సంపాదనను ఆడుతూ పాడుతూ
ముసి ముసి నవ్వులతో, కిల కిల మాటలతో
చిలిపి చేష్టలతో అల్లరి ఆటలతో
ఆదర్శవంతమైన  గురువుల మధ్యన
మాటల మమతానురాగలతో
నీ తల్లితండ్రుల ఆశయాలకు తోడుగా
నీ ప్రతిభను జతచేసి
కంప్యూటర్ తో పోటీ పడే
ఈ ప్రపంచంలో షేక్స్పియర్ ,
న్యూటన్, శ్రీనివాసుల పోటీపడి
ఒక విద్యార్థిగా వెలిగొందే
ఒక సూర్య ప్రతిబింబంలా
మీ నుండి ఒక గురువుగా ఆశించేది ఇదే కదా !

పిల్లలు ఎదగాలి రేపటి జాతికి దివ్వెలా
మీరు అప్పుడే ఉదయిస్తున్నసూర్యునిలా
కోహినూరి వజ్రం అంత ప్రకాశవంతంలా
పరిమళించాలి మీ ప్రతిభ సుగంద పరిమిళంలా !
ఎందుకంటే
నేటి ప్రపంచంలో మీరేకదా రాబోయే పౌరులులా !
శ్రీనివాస రామానుజంలా జంతర్ మంతర్ నిర్మించు ,
న్యూటన్ సూత్రాలను కనిపెట్టు,
హిట్లర్ లా చరిత్రను సృష్టించు
రాకేష్ శర్మలా గగనాన్నే పయనించు ,
కానీ అన్నిటికంటే ముందుగా
నీ జీవితంలో ఒక గోల్ ని నిర్మించు ,
కలంలా రాష్ట్రపతి కాకపోయినా పరవాలే
వీరసైనికునిలా దేశానికి ప్రాణం ఇవ్వకపోయినా
పరవాలే
ఇంజనీర్ డాక్టర్ , లాయర్ కాకపోయినా పరవాలే
కానీ
నీ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి
సమాజ అభివృద్ధికి తోడ్పడాలి !

ఎగసే అలలకేం తెలుసు
నీటి ప్రవాహం లోతు గురించి !
వీచే గాలికి ఏమి తెలుసు
ప్రాణుల (జీవజాతుల) శ్వాస గురించి!
ఏకాకి అయిన జీవికేం తెలుసు
ఆప్యాయత అనురాగం గురించి!
కలుషితమైన మనస్సుకేం తెలుసు
నిర్మలమైన ప్రేమ గురించి!
ఒంటరినైనా నా మనస్సుకేం తెలుసు
విలువ కట్టలేని స్నేహం గురించి!

అప్పుడే పుట్టిన పాపను చూడు
అమ్మ కోసం పడే తపన తెలుస్తుంది!
చిరునవ్వును చిందించే చిన్నారిని చూడు
మమతానురాగం గురించి తెలుస్తుంది.
పాఠశాలకు మొదటిసారి వెళ్లే పాపాయిలను చూడు
తల్లిని వీడలేక పడే బాధను తెలుస్తుంది!
అందమైన అమ్మాయిలోని అందంను చూడు
తనతోటే ఊహాలోకంలో విహరించాలనిపిస్తుంది.
ప్రకృతి సౌందర్యాన్ని చూడు
మరోసారి మనిషి జన్మ ఎత్తాలనిపిస్తుంది.

విప్లవకారులను మేల్కొలిపింది
తెలుగు సామ్రాజ్యాన్ని సాహిత్యాన్ని ఏలింది ..
మనస్సుకు ఆనందించేది .
తన భావాలను వ్యక్తపరిచేది కవిత !

శ్రీ శ్రీ ఆయుధం కవిత !
సిరివెన్నెల గొప్పతనం కవిత !
ఠాగూర్ కీర్తి కెరటాల మూట కవిత !
నాకు ప్రాణపదమైన స్నేహాన్ని పంచేది కవిత !

తెల్ల కాగితం లాంటి జీవితంలో
ప్రతినిమిషం ఒక అక్షరం
నిమిష నిమిషానికి అక్షర వ్యత్యాసాలు
ఎన్నివున్నా
గడిచిన నిమిషాల్లోని ప్రతి అక్షర
బంధాల్లో
దాగి ఉన్నాయి మన స్నేహం లోని
మధురస్మృతులు
సుమధుర జ్ఞాపకాలు !!

లే!నిదురలే

ఏమైంది నీ ఉద్రేకం

ఏమైంది నీ ఉత్సాహం

చచ్చిందా నీ లోని శక్తి

సన్నగిల్లిందా నీలోని ఒరవడి

ఓటమి ఎదురైనపడు ఏమైంది నీ ఆలోచన ,

అవమానం పాలైనప్పుడు

ఎటుపోయింది నీ ఆక్రోశన

ఇప్పుడు గుర్తొస్తుందా !

లే నిదురలే

ఇప్పటికైనా మేల్కొను

నీలోని అంతరిక శక్తిని కూడగట్టు

పిడికిలి బిగించు

కొండలను పిండిగా

మార్చే సత్తా నీలో ఉంది...

కష్టపడాలని తలంచితే
ఎదురులేదు
చదవాలని సంకల్పిస్తే
రానిదంటూ ఏది లేదు
సాధ్యం కానిదంటూ నీకు ఏదిలేదు
దృఢ సంకల్పంతో అడుగులు వేయ్
విజయాన్ని చేరుకో !!!

ఎగసిపడే అలను ఆదర్శంగా తీసుకో
ఎగిసిపడినందుకు కాదు
పడిన మరల లేచినందుకు!

ఎదిగే చెట్టును చూచి నేర్చుకో
ఎంత ఎదిగినా
నేర్పుగా ఒదిగి ఉన్నందుకు!

చీమను అనుసరించు
ఎన్నిసార్లు గూడుచెదిరిన
మరల ఓర్పుగా నిర్మించినందుకు!

అనుసరించు మంచిదైనప్పుడు
ఆలోచించు చెడ్డదైనప్పుడు
కష్టించు పైకి రావలన్నప్పుడు
ఏ చిన్న క్షణాన్ని వదులుకోకు
తిరిగి  రాదనుకున్నపుడు ! !

బార్డర్ లో నిలుచున్న ఓ సైనికుడా
నా తల్లి తండ్రి నా కుటుంబం
అని ఆలోచించకుండా
నా దేశం అంటూ సగర్వంగా చెపుతూ
పగలు, రాత్రి,వాన,ఎండ నాకేవి
అడ్డు కావంటూ శత్రువుల
గుండెల్లో గునపంలా నిలుస్తున్న సైనికుడా !
దేశం కోసం ప్రాణం అయిన అర్పిస్తా
రణ భూమిలో నెత్తుటి బొట్టును చిందిస్తా!
అని నీ భావనలో నేను నడుస్తా
ఈ దేశం కోసం ప్రాణం అయిన అర్పిస్తా !!

మనసున్నది ప్రేమను పంచడానికి
చెలిమి ఉన్నది స్నేహాన్ని పంచడానికి
మనమున్నది మమతలని పెంచడానికి
మా అభ్యుదయ యూత్ ఉన్నది
సహాయాన్ని అందించడానికి !!

కరిగిన కాలం తిరిగిరాదు

గడిచిన జ్ఞాపకాలు మళ్ళీ రావు

కాలం నీ చేతిలోనే మలిచిన

జ్ఞాపకాలుగా మిగిల్చిన !

కాలాన్ని కాలంగా కాకుండా

విలువైనదిగా

గుర్తించి విజయాలను సాధించు!

కాలం కరిగిపోయింది
నా చేతిలోనే
కష్టాలు నష్టాలు తెలియక
ఎంజాయ్ మెంట్
అనే ముసుగులో !
బాధంటే తెలిసింది
జీవితం ఎటు
వెళ్తుందో తెలియని
ఈ రోజులలో !
అదృష్టం వచ్చింది
అప్పుడెప్పుడో ఒక్కసారి
దురదృష్టం వెంటాడుతుంది
ప్రతిసారీ !!

జీవితం
పూలబాట కాదు
ఎప్పుడు ఆనందం వుండడానికి !
జీవితం ముళ్ళ పొద కాదు
ఎప్పుడు కష్టం వుండడానికి !
జీవితం
పగలు రాత్రుల కలయిక
సుఖ దుఃఖాలు మేలిక
సుఖం వుందని సంతోషించకు
దుఖం వుందని ఏడ్వకు
ఆలోచించి అడుగులేయ్
అనుభవంతో జీవించేయ్ !!

ఓ నేస్తం
కష్టాల కడలిలో
కన్నీరు ముంచుకొస్తున్న
తరుణం లో !
ఒంటరితనం వేదిస్తున్న
శిరోబారం బాధిస్తున్న
చెరగని గుండె ధైర్యం
వదలని సంకల్పమే
విజయ రహస్యం
వదలకు ఆ ఆయుధం !!

కరోనా ఒక సూక్ష్మజీవి
కంటికి కనపడని మహమ్మారి
ఎక్కడో చైనా లో పుట్టిందిఅంట
ఇక్కడ మా ఇంటిలో పెంటింది మంట
తుమ్మినా దగ్గినా సోకుతుంది అంత
అంటుకుంటే ప్రాణం పోతుంది అంట
దీనికి మందే లేదంట
ఒంటరిగా ఉండడం విరుగుడంట
మనిషి మనిషికీ దూరంగా ఉండడం మేలంట
సానిటైజర్ తో తరిమి కొడదాం అంట
కషాయం మేలంట
వ్యాధి నిరోధకతే ఆరోగ్యం అంట
వ్యాయామం, పౌష్ఠికాహారం తీసుకుందాం అంట
మనల్ని మనమే రక్షించుకుందాం అంట

జీవితం అంటే ఏంటో నేర్పింది
ఈ కరోనా కాలం!
మనిషి మనిషికీ బంధం విలువ తెలిపింది
ఈ కరోనా కాలం!
డబ్బు విలువ ఏంటో నేర్పింది
ఈ కరోనా కాలం!
డబ్బు శాశ్వతం కాదు
మనిషి ప్రాణం అని తెలిపింది
ఈ కరోనా కాలం!
పైసల కోసం పరుగెత్తడం కన్నా
ప్రాణంతో ఇంటి కాడ ఉండడం మిన్న
అని నేర్పింది
ఈ కరోనా కాలం!
దేహం పట్ల అవగాహన పరిశుభ్ర త నేర్పింది
ఈ కరోనా కాలం!
అందుకే జాగ్రత్తగా ఉందాం
ఈ మహమ్మారిని తరిమి కొడదామ్.

M తోచని నాకు ఒక
S శస్సుల దొరికింది ఈ అవకాశం
C కు చింత లేకుండా, భారం కాకుండా
B రుకుతనం తొలగించి నాలో
O క సృజనాత్మకతను వెతికి
T సెదగా, నాకే తెలియకుండా
A వో సాధించి నా తల్లిదండ్రులకు
N లేని సేవ చేసే సువర్ణావకాశం మా
Youth కి ఈ P.G.విద్యాభ్యాసం

ఆ ఊళ్ళో

ఆ బళ్ళో

ఆ దారుల్లో

ఆ రోజుల్లో

ఆ జ్ఞాపకాలు

బ్రతుకు పుస్తకంలో

చెరిగిపోని సంతకాలు

ఆ సుమధుర పరిమళాలు

నిత్యం మథనం

మదిలో పదిలం !!

కెరటానికి తీరం చేరడం ఇష్టం
పుష్పానికి తుమ్మెదను తాకడం ఇష్టం
కరుడుగట్టిన మబ్బుకు వర్షించడం ఇష్టం
ఏ మనస్సు కైైన ఆనందించడం ఇష్టం
దాని కోసం ఎదురించు కష్టం!!

పరిచయం అనే పునాది తీసి
స్నేహం అనే గోడ పెట్టి
అనుభవం అనే కప్పువేసి
ప్రేమ అనే రంగు వేస్తే
ఆప్యాయతా అనురాగంతో
ఆ భవనం అందంగా వుంటుంది.
జీవితానికి కూడా ఇవి  అవసరం
అలా కాకపోతే కాదు జీవితం!

ముసిముసి నవ్వులు
చిన్ని చిన్ని కేరింతలు
పలుకలేని మాటలు
తెలుపలేని భావాలు
అందమైన ఆ క్షణాలు
పాపతో నా అనుభవాలు !!

ముసి ముసి నవ్వులతో
మురిపించే
చిరునవ్వులో
చిందించే
అల్లరి ఆటలతో
అనందపరిచే
ఆ చంటి పాపాయిని చూస్తే
ఇంత అందమైన స్వేచ్ఛ
వుంటుందా అనిపిస్తుంది
ఈ లోకంలో ....!

ఎందుకో తెలియదు

ఆ చిరునవ్వు చూడాలనిపిస్తుంది

ఎందుకో తెలియదు

తనతో మాట్లాడాలనిపిస్తుంది

ఎందుకో తెలియదు

తన దగ్గరే వుండాలనిపిస్తుంది

ఎందుకో తెలియదు

గుండెనిండా ప్రేమను

నింపుకోవాలనిపిస్తుంది

ఎందుకో తెలియదు ఈ బంధం

ఏనాటికీ వీడని రక్త సంబంధం !!

అప్పుడే ఉదయించిన
ఆ సూర్య కిరణాల నుంచి
తేజోవంతమైన ఆ రూపం
చిరునవ్వులు చిందిస్తూ
కొత్త బంధాన్ని ఏర్పరుస్తూ
నా రక్తం, నా సంపదగా
నీ ఆనందం, నా సర్వస్వం జన్మించింది నా పాప
నా భార్య నాకు అందించిన ఓ చిరు కానుక

ఎక్కడో పుట్టావు
ఎలానో పెరిగావు
నాకై వేచావు
నన్ను తలచావు
నన్ను నీవుగా తలచావు
సర్వం వదులుకొని వచ్చావు
నన్నే సర్వం గా భావించావు
అమ్మ నాన్న కు దూరం అయ్యావు
నీవే ఒక అమ్మగా మారావు!!



| | |
|---|---|
| కవి | : డా.మోతుకు శ్రీనివాస్ |
| జననం | : 09 జులై 1985 |
| స్వగ్రామం | : దుద్దెడ |
| తల్లిదండ్రులు | : పోచవ్వ-ఎల్లయ్య |
| ధర్మపత్ని | : అనూష |
| సంతానం | : శ్రీనిక,హిమాన్షు |
| చదువు | : M.Sc,B.Ed,PGDCA,Ph.D |
| విద్యాభ్యాసం | : |
| ప్రాథమిక విద్యా | వివేకానంద ప్రాథమిక పాఠశాల,దుద్దెడ. |
| ఎస్సెస్సీ | ప్రభుత్వ ఉన్నత పాఠశాల,దుద్దెడ. |
| ఇంటర్మీడియట్ | గురుకృప జూనియర్ కళాశాల,సిద్దిపేట. |
| డిగ్రీ | ప్రభుత్వ డిగ్రీ-పిజి కళాశాల,సిద్దిపేట. |
| పిజి | గాయత్రీ పిజి కళాశాల,హనుమకొండ. |
| బి.ఎడ్ | శ్రీ వేంకటేశ్వర కళాశాల,దుబ్బాక. |
| పిహెచ్డి | తెలంగాణ విశ్వవిద్యాలయం,నిజామాబాద్. |
| వృత్తి | :అధ్యాపకులు-ఎమ్మెస్సీ బాటనీ |
| ప్రవృత్తి | :కవితా రచన,చిత్రలేఖనం. |

ISBN No. 978-93-5493-065-2